క్లుప్తంగా

సాఫ్ట్ బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపిక



చందంపేట : మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన కుక్కముడి లక్ష్మయ్య, నాగమ్మ దంపతుల కుమారుడైన కౌశిక్ సాఫ్ట్ బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. కాగా కౌశిక్ దేవరకొండ మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఇటీవల మెదక్ జిల్లాలోని ముసాయిపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కౌశిక్ జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. జమ్మూకాశ్మీర్‌లో నిర్వహించే సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి పోటీల్లో కౌశిక్ పాల్గొననున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



విజేతలను ఎంపిక చేస్తున్న డీఎం

దేవరకొండ : ప్రయాణికులు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు అన్నారు. డీలక్స్ బస్సులో ప్రయాణించి లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ముగ్గురు మహిళా ప్రయాణికులకు మంగళవారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. దేవరకొండ డిపోకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన ముగ్గురు ప్రయాణికులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి వారికి బహుమతులు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి 15రోజులకు ఒక్కసారి డ్రా పద్ధతిన ముగ్గురిని ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు టికెట్ వెనకాల పేరు, ఫోన్ నంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం పడాల సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి : దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలని, ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.దీనసుజాత, బ్రహ్మం, ప్రసాద్, అంజయ్య, పురుషోత్తం, కిరణ్, రవీందర్, రవీందర్ నాయక్, మల్లేశం, కోటేష్, మీనాకుమారి, ఉపేందర్, రామ కమల్‌హాసన్, నయాముస్సీసా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి పాలాభిషేకం



పూలే విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బలహీన వర్గాలకు చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌పై బీఆర్‌ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండటం బీఆర్‌ఎస్ పార్టీ అధినాయకత్వానికి ఇష్టంలేని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఏ పార్టీలో ఉన్న కూడా బీసీలను చిన్న చూపు చూస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తెలంగాణకు దమ్మున్న వ్యక్తి మహేష్‌కుమార్ అని గుర్తించే రాష్ట్ర నాయకత్వాన్ని కట్టబెట్టిందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ బీసీలను విమర్శిస్తే చూస్తు ఊరేకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, ఫారూఖ్, దోనేటి శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ వివరాలు అడిగితే చెప్పొద్దు : ఎస్‌ఐ

అడవిదేవులపల్లి : బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నాం అంటూ ఫోన్ చేసి మీ అకౌంట్ వివరాలు అడిగితే చెప్పొద్దని అడవిదేవులపల్లి ఎస్‌ఐ శేఖర్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజులుగా మండలంలో సైబర్ క్రైమ్ సంబంధించిన ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ విషయంపై బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు సంబంధించిన ఏ వివరాలను కూడా చెప్పొద్దన్నారు. తాము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని అంటే ఏ బ్యాంకు నుంచి అనిడి అడగాలని, తిరిగి సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడాలన్నారు. ఎరవైన అనుమానంగా ఉంటే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

కొండమల్లేపల్లిలో వరుస చోరీలు

- సెంట్రింగ్ సామాన్, బైక్‌లు, వాహనాల్లో డీజిల్, వైన్స్‌లే టార్గెట్
- వారం రోజుల వ్యవధిలోనే ఆరు ఘటనలు
- పోలీసు శాఖ పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలో వరుస చోరీ ఘటనలతో పట్టణ ప్రజలు హడలెత్తిపోతున్నారు.. ఓ వైపు సాగర్– హైదరాబాద్ రాష్ట్ర మరో వైపు కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై నిత్యం రద్దీగా ఉండే కొండమల్లేపల్లిని దొంగలు టార్గెట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఆరు నెలల నుంచి జాతీయ రహదారిపై నిలిపి ఉంచుతున్న డీసీఎం, లారీల నుంచి పెద్ద మొత్తంలో డీజిల్ చోరీ ఘటనలు చోటు చేసుకుంటునాయి. తాజాగా సోమవారం అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ ఇంటి నిర్మాణానికి వినియోగిస్తున్న సుమారు రూ.2 లక్షల విలువైన సెంట్రింగ్ సామగ్రి అపహరణకు గురికాగా బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

హడలెత్తిపోతున్న ప్రజలు

కొండమల్లేపల్లి కేంద్రంగా సాగుతున్న వరుస చోరీలు పట్టణ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. విరామం ఇవ్వకుండా శుక్ర, శని, ఆది, సోమవారం పాటు వరుసపెట్టి చోరీలకు పాల్పడడంతో ఎప్పుడు.. ఎక్కడ చోరీ జరుగుతుందా అనే అనుమానంతో గడపాల్సి వస్తుందని పట్టణ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే సోమవారం అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ సమీపంలో సెంట్రింగ్ మేస్త్రీ జక్కల కృష్ణయ్య ఇంటి నిర్మాణానికి వినియోగిస్తున్న సుమారు రూ.2 లక్షల విలువైన 200 సెంట్రింగ్ బాక్స్‌లు అపహరణకు గురికావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పట్టణంలో చోరీ ఘటనలు

- కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి నిర్మాణానికి ఉపయోగిస్తున్న సుమారు రూ.90వేల విలువైన 150 సెంట్రింగ్ బాక్స్‌లు చోరీ
- గత శనివారం రాత్రి నల్లగొండ రోడ్డులోని బైపాస్ సమీపంలో నూతన ఇంటి నిర్మాణానికి వినియోగిస్తున రూ.1.50లక్షల విలువైన సెంట్రింగ్ పిల్లర్ బాక్స్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారు.
- హైదరాబాద్ రోడ్డులోని శ్రీ లక్ష్మి వైన్స్‌లో ఆదివారం అర్ధరాత్రి దాటాక దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో రూ.10వేల నగదుతో పాటు సీసీ కెమెరాలకు సంబంధించిన హార్డ్‌డిస్క్ తస్కరించారు.
- హైదరాబాద్ రోడ్డులో నివాసముంటున్న రమావత్ లక్ష్మణ్ తన ఇంటి ఎదుట నిలిపి ఉంచి బైక్ చోరీకి గురి కావడంతో పోలీసులను ఆశ్రయించాడు.
- నల్లగొండ రోడ్డులో నివాసముంటున్న ఓ వ్యక్తికి చెందిన డీసీఎం వాహనం నుంచి 150 లీటర్ల డీజిల్ చోరీకి గురైంది.

నిఘా పెంచాం

చోరీ ఘటనల నేపథ్యంలో ఇప్పటికే నిఘా పెంచాం. చోరీ ఘటనల కేసును చేధించే పనిలో ఉన్నాం, త్వరలోనే దొంగలను పట్టుకుంటాం. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అనుమానితులపై పోలీసులకు సమాచారం అందించాలి.

– రామ్మూర్తి, ఎస్‌ఐ, కొండమల్లేపల్లి

పోలీసుల తీరుపై..

వరుస పెట్టి చోటు చేసుకుంటున్న చోరీ ఘటనల నేపథ్యంలో పట్టణ ప్రజలు పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు భద్రత కల్పించాల్సిన పోలీసులు కేసులను చేధించడంలో విఫలమవుతున్నారని, పెట్రోలింగ్ పరిధిని పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. పట్టణంలో సుమారుగా 30సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ చోరీలను అరికట్టలేక పోతున్నారని, చోరీలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హాస్టల్ విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



కంపాసాగర్ కేజీబీవీలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

త్రిపురారం : నిరుపేద విద్యార్థులకు అండగా సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కంపాసాగర్ గ్రామ పరిధిలోని కేజీబీవీ టీఎస్ మోడల్ స్కూల్‌ల సంక్షేమ హస్టల్‌లో ఉండే విద్యార్థులకు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో మండల కాంగ్రెస్ నాయకులు ముకుమ్మడిగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వం నూతనంగా అములు చేస్తున్న డైట్, కాస్మోటిక్‌లను విద్యార్థులకు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎంతఊట రవి నాయక్, మహిళ అధ్యక్షురాలు పద్మ, పట్టణ అధ్యక్షుడు అనుముల వెంకట్ రెడ్డి, రవి నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, సైదులు, యాదగిరి, భరత్‌రెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్, హుస్సేన్, వెంకట్రాం నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లైఫ్ స్టార్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మలక్‌పేట కేర్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో మాల్ లైఫ్‌స్టార్ ఆస్పత్రిలో ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాట్లాడారు. ఉచిత గుండె వైద్యశిబిరంలో అన్ని రకాల పరీక్షల మందులు పంపిణీ చేశారు. సుమారు 300మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు చైర్మన్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ వినోద్, జనరల్ సర్జన్ స్వరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగిరేకుల గోవర్ధన్ మాస భాస్కర్, పాలకుర్ల రాజు, శ్రీనివాస్, రసీద్, రామ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, గ్యార, నరేశ్, బాలు, ల్యాబ్ టెక్నీషియన్ మధు, జనార్దన్ గౌడ్, పాండు, లలిత, శ్రావణి, పూజ, పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సర్వే నంబర్ 626లో ప్రభుత్వ భూమి 3.30ఎకరాల విస్తీర్ణం పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను పోలీసు బందోబస్తు నడుమ జేసీబీలతో తొలగించారు. ప్రభుత్వ భూముల్లో నిర్మించిన భారీ ప్రహరీ గోడను, పిల్లర్లతో నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు కూల్చివేసి ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులను పెట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల తాళ్లగడ్డ శివారులోని సర్వే నెం .60, 61లలో ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలను తొలగించి భూమిని స్వాధీనం చేసుకోనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్‌ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఉత్సాహవంతులైన చెస్ క్రీడాకారులు జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీనివాస్, చెస్ క్రీడాకారిణి దివ్యశ్రీలు మాట్లాడుతూ జిల్లా స్థాయి అండర్–19 చెస్ పోటీలు ఈనెల 22న పట్టణంలోని ఐఎంఏ బిల్డింగ్‌లో నిర్వహిస్తున్నామని టోర్నమెంట్‌లో పాల్గొనే వారందరికీ ఉచితంగా మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 9246137777 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, కోల సైదులు, లయన్స్‌క్లబ్ పట్టణ అధ్యక్షుడు లింగయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



తరలివెళ్తున్న త్రిపురారం పంచాయతీ కార్మికులు

త్రిపురారం : పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. పలు గ్రామాల్లోని పంచాయతీ కార్మికులను త్రిపురారం పోలీసులు తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడదల చేయడంతో తరలి వెళ్లారు.

అడవిదేవులపల్లి : ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు ధర్నాకు తరలివెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను అడవిదేవులపల్లి ఎస్‌ఐ శేఖర్ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు, నాయకులు వేణు, బాలకృష్ణ, శ్రీనివాస్, నాగరాజు, నర్సింహ్మారావు, మధు, చిన సైదయ్య, పున్నయ్య, సుశీల, బంగారమ్మ, విజయ, మంగమ్మ, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న బ్రాంచ్ మేనేజర్, ఉద్యోగులు, బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బాపూజీనగర్‌కు చెందిన బొల్లెద్దు లింగయ్య రైస్‌మిల్లులో హమాలీ కూలిగా పనిచేస్తూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బొల్లెద్దు లింగయ్య కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సురక్ష ప్రమాద బీమా తీసుకున్నాడు. దీంతో మృతుడి భార్యకు మంజూరైన రూ.10లక్షల చెక్కును మంగళవారం కర్నాటక బ్యాంక్ మేనేజర్ బాలాజీసింగ్, అసిస్టెంట్ మేనేజర్ కుమార్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవిత బీమా పథకంలో రూ.300చెల్లిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే రూ.10లక్షల బీమా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ధార్మిక సెల్ రాష్ట్ర కో కన్వీనర్ చిలుకూరి శ్యాం, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి, ఆమాని బుచ్చిరెడ్డి, బాలాజీ, చరణ్, ప్రశాంత్, మనోజ్, కర్నాటక బ్యాంకు ఉద్యోగులు తదితరులున్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు



రామాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రెడ్డికాలనీలోని కోదండ రామాలయం, హౌసింగ్‌బోర్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రామాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కిరణ్ కుమారాచార్యులు, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో రాఘవాచార్యుల స్వామి వారి పూజలు చేశారు. అదే విధంగా శ్రీకోదండ రామాలయంలో అయ్యప్పమాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చింతపల్లి : పంచాయతీ ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు,నాయకులు బీజేపీ సత్తా చాటలని మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. చింతపల్లి మండల కేంద్రంలోని 33, 34 బూత్ కమిటీల ఎన్నిక మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. బూత్ అధ్యక్షుడిగా పాలకుల రాజు, మొగిలమోని మల్లేష్,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ ,వెన్నం శేఖర్, మహమ్మద్ శ్రీనివాస్ రెడ్డి, మహేశ్, శ్రీశైలం, అభినవ్, వెంకటయ్య, రమేష్, సతీష్, సైదులు, నగేష్ యాదవ్, రవి యాదవ్, మహేందర్, శేఖర్ పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సీతారాంపురంలో 48వ వార్డులోని 73, 76వ బూత్ కమిటీని మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సందర్భంగా బీజేపీ సీనియర్ నేత బంటు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సజ్జల నాగిరెడ్డి, బంటు గిరి, బొట్టు సోములు, కంచుకొమ్ముల వేణు, బంటు ఆనంద్, శ్రీను తదితరులున్నారు.

లగచర్ల రైతులకు బేడీలు వేయడం దారుణం



దేవరకొండ : అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మిర్యాలగూడ : అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

త్రిపురారం : లగచర్ల రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బేడీలు వేయించడం దారుణమని త్రిపురారం మండల బీఆర్‌ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనలో అరెస్ట్ చేసిన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చినపు పిలుపు మేరకు మంగళవారం త్రిపురారం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, పావనగుండ్ల వెంకటాచారి, మైనార్టీ అధ్యక్షుడు దస్తగిరి, భైరం కృష్ణ, అనుముల శ్యాం సుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, నగిరి శ్రీనివాస్, చింతకాయల యాదయ్య బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలి

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజసింహారెడ్డితో కలిసి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మోసిన్‌అలీ, సంపత్, రంగారెడ్డి, బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సైదులుయాదవ్, వీరకోటిరెడ్డి, లలితహతీరాం నాయక్, భిక్షంగౌడ్, శ్రీనునాయక్, రవినాయక్, ఇలియాస్, షోయబ్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

పెద్దవూర : రాష్ట్రంలో రైతులపై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి కాపాడాలని మంగళవారం మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందన్నారు. లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతుల చేతులకు బేడీలు వేసి పైశాచిక ఆనందం పొందుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య, మెండె సైదులుయాదవ్, కొట్టి బాలయ్య, రమేష్, భంగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతుల అరెస్టుపై నందికొండలో నిరసన

నాగార్జునసాగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతుల చేతులకు బేడీలు వేసి జైలుకు పంపడంపై నిరసనగా బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం నందికొండలో బీఆర్‌ఎస్ పార్టీనాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. హిల్‌కాలనీ బస్టాండులో ఉన్న అంబేడ్కర్ విగ్రహం ముందు నినాదాలు చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రమేశ్‌జీ, లక్ష్మణ్‌నాయక్, అర్జున్, శివ, వీరయ్య, రమణ, షరీఫ్, ముత్తయ్య, సైదులు, షేక్ హాజీ, నజీర్, అన్వర్, సుభాని, షేక్ ముజ్జు, మహేష్‌బాబు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన

హాలియా : లగచర్ల రైతుల పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపుమేరకు అనుముల మండల, హాలియా పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, వడ్డె సతీష్‌రెడ్డి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఏడుకొండలు, మాజీ వైస్ చైర్మన్ సుధాకర్, సత్యం, నాగయ్య, నాయకులు రాంబాబు, సైదులు, కృష్ణ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, సైదాచారి, జానకి రాములు, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి

దేవరకొండ : లగచర్ల రైతులపై రేవంత్‌రెడ్డి సర్కార్ పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రజాకార్లను తలదన్నే రీతిలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీవీఎన్ రెడ్డి, వల్లపు రెడ్డి, సుభాష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌నాయక్, ఇలియాస్‌పటేల్, వేములరాజు, రవికుమార్, రవికుమార్, జానిబాబ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారంలో..



పెద్దవూరలో..



హాలియా : అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

మిర్యాలగూడ : హాస్టల్ విద్యార్థులకు చలికి తట్టుకునేలా దుప్పట్లు ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదా నాయక్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో చలి విపరీతంగా పెరుగుతున్నందున ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని, పెట్టెలు, ప్లేట్లు, గ్లాస్‌లను అందించాలన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని, విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రసన్న, వీరన్న, సంపత్, అనిల్, సూర్య, శ్రీను, రవి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29,30వ తేదీల్లో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్న వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు సీపీఎస్‌కి సంబంధించిన ఫ్రాన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జీవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, శివయ్య, తదితరులున్నారు.



కిట్లను అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు